## ప్రజాజ్యోతి తెలుగు జాతీయ పత్రికకు విలేకరులు కావలెను

* కామారెడ్డి జిల్లా వ్యాప్తంగా వార్తల్లో ముందుకు దూసుకుపోతున్న ప్రజాజ్యోతి దినపత్రిక కు వివిధ మండలాలకు రిపోర్టర్లు కావలెను
* బాన్సువాడ టౌన్, కామారెడ్డి టౌన్, కామారెడ్డి ఆర్సి, బిచ్కుంద, బీర్కూర్, తాడ్వాయి, లింగంపేట, నస్రుల్లాబాద్, మండలాలకు రిపోర్టర్లు కావలెను
* కనీస విద్యార్హత ఉంటే సరిపోతుంది. మిగతా వివరాలకు

ఈ క్రింది నెంబర్ ను సంప్రదించండి.

**96665 56646**





# ప్రజాజ్యోతి

నిజామాబాద్ కామారెడ్డి

ఆదివారం 23-11-2025

పేజీలు : 8




7లో

# రైతును రాజు చేసింది.. కాంగ్రెస్ ప్రభుత్వం

- కాంగ్రెస్ ప్రభుత్వం తోనే అభివృద్ధి, సంక్షేమం
- ఆరోగ్య ప్రాథమిక కేంద్రాలను ప్రారంభించిన ఎమ్మెల్యే భూపతి రెడ్డి

# జనవాసాలలో వైన్స్ వద్దని దోమకొండ మహిళల తీవ్ర ఆగ్రహం




2లో

* జనావాసాలలో ఉన్నా స్పందించని అధికారులు
* వైన్స్ రద్దు చేసే వరకు ఊరుకునేది లేదు
* అభ్యంతరం వ్యక్తం చేస్తున్న స్థానికులు
* వైన్స్ కు సహకరిస్తున్న అధికారులను సస్పెండ్ చేయాలి
* వైన్స్ రద్దు చేసే వరకు పోరాటం

# గ్రామ పరిపాలన .. ఉద్యోగుల ఆవిర్భావ సభకు తరలిరావాలి



4లో



# అధికారుల నిర్లక్ష్యానికి రైతు బలి

* తహసీల్దార్ కార్యాలయం ముందు జరిగిన ఘటన కలకలం

రాజంపేట నవంబర్ 22 (ప్రజా జ్యోతి): రాజంపేట మండలంలో గురువారం రాత్రి చోటుచేసుకున్న దుర్ఘటన స్థానికులను, రైతు సంఘాలను తీవ్ర కలచివేసింది. భారీ వర్షాల కారణంగా రోడ్డుపక్కన ఏర్పడ్డ ప్రమాదకర గుంతలను జిల్లా కలెక్టర్ స్పష్టమైన ఆదేశాలు ఇచ్చినప్పటికీ, మండల అధికారులు వాటిని పట్టించుకోకపోవడంతో ఓ రైతు ప్రాణం కోల్పోయాడు. తహసీల్దార్ కార్యాలయం సమీపంలోని రహదారి పక్కనే ఉన్న గుంతలో

తరువాయి 3లో



## గాంధారి మండలంలో ఆరోగ్య సేవలను పరిశీలించిన
# డివిజన్ సిహెచ్ఓ జి. ఠాగూర్

గాంధారి, నవంబర్ 22 (ప్రజాజ్యోతి) : ఎల్లారెడ్డి డివిజన్ పరిధిలో ఆరోగ్య సేవల పర్యవేక్షణలో భాగంగా శనివారం డివిజన్ సి.హెచ్.ఓ జి. ఠాగూర్, హెచ్.ఈ.వో పాశం గోవిందరెడ్డి గాంధారి మండలాన్ని సందర్శించారు. ఉత్తునూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని కమ్యూనిటీ హెల్త్ సెంటర్‌లో వ్యాక్సినేషన్ గోల్డ్ చైన్ సిస్టమ్, రికార్డులు, సేవలను సమగ్రంగా పరిశీలించి సిబ్బందికి అవసరమైన సూచనలు అందించారు.తదుపరి మండలంలోని తిప్పారం తండాను సందర్శించిన అధికారులు అంగన్వాడీ సెంటర్, ప్రాథమిక పాఠశాల, ఇమ్యూనైజేషన్ సెంటర్‌ను పరిశీలించారు. గర్భిణీలు, పాలిచ్చే తల్లులు, చిన్న పిల్లలు, వృద్ధులను వారి ఇళ్లలోనే కలుసుకుని ఆరోగ్య పరిస్థితులను తెలుసుకున్నారు. చలికాలంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ప్రజలకు అవగాహన కల్పించారు.సిబ్బంది ఎల్లప్పుడూ ప్రజలకు అందుబాటులో ఉండి నాణ్యమైన ఆరోగ్య సేవలు అందించాలని డివిజన్ సిహెచ్ఓ ఆదేశించారు. విధులను క్రమశిక్షణతో నిర్వహించాలనే సూచనలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్య కార్యకర్తలు సుశీల, దేవి, అంగన్వాడీ టీచర్ శారద, ఆశ కార్యకర్త గంగమణి తదితరులు పాల్గొన్నారు.



## గుర్జల్ తాండ–రామ్ లక్ష్మణపల్లిలో
# కళ్యాణలక్ష్మి చెక్కుల పంపిణీ

గాంధారి, నవంబర్ 22(ప్రజాజ్యోతి) : గాంధారి మండలంలోని గుర్జల్ తాండ, రామ్ లక్ష్మణపల్లి గ్రామాల్లో శనివారం కళ్యాణలక్ష్మి చెక్కుల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు ఆదేశాల మేరకు ఈ కార్యక్రమం చేపట్టినట్లు కాంగ్రెస్ నాయకులు తెలిపారు.గుర్జల్ తాండలో జరిగిన పంపిణీ కార్యక్రమంలో గాంధారి మండల ఎం.వై.ఎఫ్ అధ్యక్షులు బస్సీ నరేందర్, గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బామన్ జగదీష్, గ్రామ ప్రజలు, లబ్ధిదారులు పాల్గొన్నారు. రామ్ లక్ష్మణపల్లిలో జరిగిన కార్యక్రమంలో గాంధారి మండల యూత్ అధ్యక్షులు గణేష్, రాజు, రాంచందర్ రావు, సంజీవులు, వెంకట్ ,కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# గీతన్నల రణభేరిని జయప్రదం చేయండి

* **కరపత్రాలు ఆవిష్కరణ**



సదాశివనగర్ నవంబర్ 22 (ప్రజాజ్యోతి): తెలంగాణ రాష్ట్ర 4 వ మహాసభల సందర్భంగా నవంబర్ 28వ తేదీన సూర్యాపేటలో నిర్వహించే భారీ బహిరంగ సభకు రాష్ట్ర, జిల్లాల నలుమూలల నుండి గౌడ గీత కార్మికులు వేలాదిగా తరలిరావాలని కల్లుగీత కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు సైదగౌని వెంకట్ గౌడ్ పిలుపునిచ్చారు. సదాశివనగర్ మండల కేంద్రములో శనివారం పోస్టర్ లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వెంకట్ గౌడ్ మాట్లాడుతూ..నవంబర్ 28న బహిరంగ సభ అనంతరం 29,30 తేదీలలో జరిగే ప్రతినిధుల మహాసభలో రాష్ట్రంలోని గీత కార్మికుల సమస్యలు చర్చించి భవిష్యత్ కార్యాచరణ రూపొందిస్తామన్నారు. 1957లో రాష్ట్రంలో మొట్టమొదట ఏర్పడ్డ సంఘం కల్లుగీత కార్మిక సంఘం ఈ 68 సంవత్సరాల సుదీర్ఘ ప్రయాణంలో అనేక పోరాటాలు ఉద్యమాలు నిర్వహించాం. సొసైటీలు, టిఎఫ్ టి లు, పెన్షన్, ఎక్స్‌గ్రేషియా లాంటి హక్కులు సాధనకై తెలంగాణరాష్ట్రంలో 5 లక్షల కుటుంబాలు ఆధారపడి జీవిస్తున్న కల్లుగీత వృత్తి గురించి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు పట్టింపే లేదు. కేంద్ర బిజెపి ప్రభుత్వం గీత కార్మికుల సంక్షేమానికి ఒక్క పథకం కూడా పెట్టలేదు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ప్రణాళికలో ఇచ్చిన ఏ ఒక్క హామీ అమలు చేయలేదు. అధికారులకు, మంత్రులకు ఎన్నిసార్లు మొరపెట్టుకున్నా ఫలితం లేదన్నారు. ఇచ్చిన మాట ప్రకారం పెన్షన్ 4 వేలకు, ఎక్స్‌గ్రేషియా 10 లక్షలకు పెంచాలని, ప్రమాద నివారణకు వృత్తి చేసే వారందరికీ జాప్యం లేకుండా కాటమయ్య రక్షణ కవచం ఇవ్వాలని, ప్రమాదానికి గురైన గీత కార్మికులకు ఇవ్వాల్సిన పెండింగ్ ఎక్స్‌గ్రేషియా వెంటనే విడుదల చేయాలని, నీరా మరియు తాటి ఈత ఉత్పత్తుల పరిశ్రమలు ఏర్పాటు చేయాలని అన్నారు. కల్తీ కల్లు పేరిట అక్రమ దాడులు ఆపాలని దరఖాస్తు చేసుకున్న వారందరికీ సోసైటిలు, టి ఎఫ్ టి లైసెన్స్ లు వెంటనే ఇవ్వాలని ప్రతి గ్రామానికి చెట్లు పెంచుకోవడానికి 5 ఎకరాల భూమి ఇవ్వాలని అన్నారు. తదితర డిమాండ్ల పరిష్కారం కోసం ఉద్యమిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు ఎం. రాజా గౌడ్, బి. విష్ణు వర్ధన్ గౌడ్, సాయ గౌడ్, నారాగౌడ్, మణికంఠ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## జనవాసాలలో వైన్స్ వద్దని
# దోమకొండ మహిళల తీవ్ర ఆగ్రహం

* **జనావాసాలలో ఉన్న స్పందించని అధికారులు**
* **వైన్స్ రద్దు చేసే వరకు ఊరుకునేది లేదు**
* **అభ్యంతరం వ్యక్తం చేస్తున్న స్థానికులు**
* **వైన్స్ కు సహకరిస్తున్న అధికారులను సస్పెండ్ చేయాలి**
* **వైన్స్ రద్దు చేసే వరకు పోరాటం**



దోమకొండ, నవంబర్ 22 (ప్రజా జ్యోతి) : పాత తాలూకా కేంద్రమైన దోమకొండలో జనావాసాల మధ్య వైన్స్ దుకాణలు నెలకొల్పవద్దని మహిళలు పట్టణ ప్రజలు అన్ని వర్గాల ప్రజలు కోరుతున్న ప్రభుత్వ అధికారులు మద్యం వ్యాపారుల వద్ద డబ్బులు తీసుకొని వారికి అనుకూలంగా వ్యవహరిస్తున్నారని వారిపై చర్య తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు. దోమకొండ కు కేటాయించిన వైన్స్ దుకాణాలను బీబీపేట రోడ్డులోని జనావాసాల నుండి దూరంగా నెలకొల్పే వరకు ఊరుకునేది లేదని పోరాటం చేస్తామని దోమకొండ మహిళలు, యువత అన్ని వర్గాల ప్రజలు హెచ్చరిస్తున్నారు. గత వారం రోజులుగా దోమకొండ యువత, మహిళలు పట్టణ ప్రజలు జనావాసాల మధ్య వైన్స్ వద్దని కోరుతు ఎక్సైజ్ అధికారులు ఇతర శాఖల అధికారులకు డిమాండ్ చేస్తున్నారు. మద్యం వ్యాపారుల వద్ద డబ్బులు తీసుకొని ప్రజలకు వ్యతిరేకంగా ప్రభుత్వ అధికారులు వ్యవహరిస్తున్నారని దోమకొండ మహిళలు యువత ఆరోపించారు. ఎక్సైజ్ సీఐ, దోమకొండ పోలీస్, గ్రామపంచాయతీ, రెవెన్యూ, ఇతర సంబంధిత శాఖల అధికారులకు జనావాసాల మధ్య వైన్స్ ఏర్పాటు చేయవద్దని వినతి పత్రాలు సమర్పించారు. కామారెడ్డి ప్రజావాణిలో కూడా దోమకొండలో జనావాసాల మద్యం దుకాణాలు వద్దని వినతి పత్రాలు సమర్పించారు. ఎమ్మెల్యే కాటిపల్లి వెంకట రమణ రెడ్డికి కూడా జనావాసాల మధ్య వైన్స్ వద్దని విన్నవించారు. ఎక్సైజ్ అధికారులు ఇతర ప్రభుత్వ శాఖల అధికారులు ప్రజాభిష్టానికి వ్యతిరేకంగా వైన్స్ దుకాణలు ఏర్పాటుకు అనుమతులు ఇస్తున్నారని ఆరోపించారు.

* **డబ్బులు తీసుకుని మద్యం వ్యాపారులకు అనుకూలంగా దోమకొండ అధికారులు**

నిర్ణయాలు తీసుకుంటున్నారని దోమకొండ మహిళలు యువత అన్ని వర్గాల ప్రజలు ఆరోపించారు. జనావాసాల మధ్య కాకుండా పట్టణానికి దూరంగా వైన్స్ దుకాణలు ఏర్పాటు చేసే వరకు పోరాటం చేస్తామని మహిళలు యువత భీష్మించుకున్నారు. ఎంతవరకైనా పోరాటం చేస్తామని హెచ్చరిస్తున్నారు. బస్టాప్ ఉండడం, మహిళల పట్ల అసభ్యంగా వ్యవహరించడం, స్కూలుకు వెళ్లే పిల్లలకు ఇబ్బందులు కలిగించడం, అన్ని రకాల అసౌకర్యాలు వైన్స్ ద్వారా ఏర్పడుతున్నాయని మహిళలు ఆరోపించారు. దోమకొండ జనావాసాలలో మహిళలు స్కూల్ పిల్లలు బస్సు ప్రయాణికులు మద్యం దుకాణాలతో అన్ని వర్గాల ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అధికారులు మద్యం వ్యాపారుల వద్ద డబ్బులు తీసుకుని ప్రజల నిర్ణయానికి వ్యతిరేకంగా వ్యవహరిస్తున్నారని దోమకొండ మహిళలు ఆరోపించారు. పట్టణం బయట, జనావాసులకు దూరంగా దోమకొండ వైన్స్ ఏర్పాటు చేయాలని ముక్తకంఠంతో మహిళలు యువత ప్రజలు కోరుతున్నారు. వైన్స్ ను రద్దు చేసే వరకు పోరాటం చేస్తామని హెచ్చరించారు.

# ఘనంగా కామారెడ్డి మండలం ఇస్రోజీవాడి గ్రామంలో ఇందిరమ్మ చీరల పంపిణీ



కామారెడ్డి రూరల్, ఇస్రోజీవాడి గ్రామం, నవంబర్ 22 (ప్రజా జ్యోతి) : రాష్ట్ర ప్రభుత్వం ప్రజల సంక్షేమం కోసం అమలు చేస్తున్న కార్యక్రమాల్లో భాగంగా ఇందిరమ్మ చీరల పంపిణీ కార్యక్రమం ఇస్రోజీవాడి గ్రామంలో శనివారం ఘనంగా జరిగింది. గ్రామ పంచాయతీ ప్రాంగణంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి సీసీ గంగారెడ్డి జిపిఓ రవి గ్రామ సంఘం అధ్యక్షురాలు కవిత లోకోటి శోభారాణి సి ఏ శివకుమార్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ సుదర్శన్ రావు కను కంటే చిన్న సాయిలు చిట్కురి అశోక్ కడారి చిన్న మల్లేష్ మాదని శంకర్ చిట్కురి ప్రణీత్ పెద్ద సంఖ్యలో మహిళలు హాజరయ్యారు. అర్హులైన ప్రతి మహిళకు ప్రభుత్వం అందిస్తున్న పండుగ కానుక-ఇందిరమ్మ చీరలను అందజేశారు. చీరలు స్వీకరించిన మహిళలు ప్రభుత్వం తీసుకుంటున్న సంక్షేమ నిర్ణయాలు తమ కుటుంబాలకు ఎంతో ఉపయోగా పడుతున్నాయని ఆనందం వ్యక్తం చేశారు.ప్రతీ పేద కుటుంబం పండుగను సంతోషంగా జరుపుకోవాలనే ఉద్దేశంతో ప్రభుత్వం ఇందిరమ్మ చీరలను పంపిణీ చేస్తోంది. గ్రామంలోని హక్కుదారులందరికీ ఈ పథకం లబ్ధి చేకూరేలా ప్రత్యేక చర్యలు తీసుకున్నాం," అని తెలిపారు.పూర్తి పారదర్శకతతో లబ్ధిదారుల జాబితాను సిద్ధం చేసి, ఎవరికీ అన్యాయం జరగకుండా చీరల పంపిణీ పూర్తి చేసినట్లు గ్రామ పంచాయతీ సిబ్బంది పేర్కొన్నారు.కార్యక్రమంలో గ్రామ పెద్దలు, మహిళా సంఘ నాయకులు, అంగన్వాడీ కార్యకర్తలు, వార్డు సభ్యులు, స్వచ్ఛంద సేవకులు పాల్గొన్నారు.చీరలు తీసుకున్న మహిళల స్పందన చీరలు స్వీకరించిన మహిళలు మాట్లాడుతూ "ప్రతి పండుగకు ప్రభుత్వంఇలాంటి సహాయం చేయడం మా కుటుంబాలకు పెద్ద తోడ్పాటు. పేదలకు అండగా నిలుస్తున్న ప్రభుత్వానికి ధన్యవాదాలు అని సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మహిళ సంఘ సభ్యులు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



# వరి కొనుగోలు కేంద్రం పరిశీలన

రామారెడ్డి నవంబర్ 22 (ప్రజా జ్యోతి) : రామారెడ్డి మండల కేంద్రములోని పిఎసిఎస్ పరిధిలోని వరి కొనుగోలు కేంద్రం ను జిల్లా సహకార అధికారి రామ్మోహన్, సొసైటీ చైర్మన్ మర్రి సదాశివ రెడ్డి, వైస్ చైర్మన్ పశుపతి, డైరెక్టర్ లక్ష్మాగౌడ్, సెక్రటరీ భైరయ్య,సిబ్బంది లింగమూర్తి, నవీన్, రంజిత్, తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా లారీలను వెంటనే పంపాలని డిసిఓ ను అడుగగా సివిల్ సప్లయ్ డి.యమ్ కు ఫోన్ చేసి లారీలు పంపాలని కోరారు.

# అధికారుల నిర్లక్ష్యానికి రైతు బలి

* **తహసీల్దార్ కార్యాలయం ముందు జరిగిన ఘటన కలకలం**



రాజంపేట నవంబర్ 22 (ప్రజా జ్యోతి) : రాజంపేట మండలంలోగురువారం రాత్రి చోటుచేసుకున్న దుర్ఘటన స్థానికులను, రైతు సంఘాలను తీవ్ర కలచివేసింది. భారీ వర్షాల కారణంగా రోడ్డుపక్కన ఏర్పడ్డ ప్రమాదకర గుంతలను జిల్లా కలెక్టర్ స్పష్టమైన ఆదేశాలు ఇచ్చినప్పటికీ, మండల అధికారులు వాటిని పట్టించుకోకపోవడంతో ఓ రైతు ప్రాణం కోల్పోయాడు. తహసీల్దార్ కార్యాలయం సమీపంలోని రహదారి పక్కనే ఉన్న గుంతలో బోరుగడ్డ ప్రాంతంలో వ్యవసాయ పనులు ముగించుకొని సైకిల్‌పై ఇంటికి వస్తున్న పిట్ల పెంటయ్య (62) పడిపోవడంతో తీవ్ర గాయాలు అయ్యాయి. స్థానికులు వెంటనే స్పందించి కుటుంబ సభ్యుల సమాచారం అందించగా, కామారెడ్డి ఏరియా ఆసుపత్రికి తరలించే క్రమంలోనే ఆయన మృతి చెందాడు. పెంటయ్య చుట్టుపక్కల గ్రామాల్లో సీనియర్ డ్రైవర్‌గా అందరికీ సుపరిచితుడు. మృతి విషయం తెలిసి గ్రామస్తులు పెద్దసంఖ్యలో తహసీల్దార్ కార్యాలయం వద్దకు వచ్చి అధికారుల నిర్లక్ష్యంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. జిల్లా కలెక్టర్ ఇచ్చిన అత్యవసర మరమ్మత్తు ఆదేశాలను పట్టించుకోకుండా, రహదారి స్థితిని అంచనా వేయకపోవడం, గుంతలను మూయకపోవడం వల్లే పెంటయ్య బలయ్యాడని కుటుంబ సభ్యులు, గ్రామస్తులు కన్నీటి పర్యంతమై ఆరోపించారు. "రోడ్డును ముందే మరమ్మత్తు చేసి ఉండి ఉంటే నా భర్త బ్రతికేవాడు" అంటూ పెంటయ్య భార్య ఆవేదన వ్యక్తం చేసింది. బాధ్యులైన అధికారులపై వెంటనే చర్యలు తీసుకోవాలని, కుటుంబానికి ప్రభుత్వం తగిన ఆర్థిక సాయం ప్రకటించాలని గ్రామ పెద్దలు డిమాండ్ చేస్తున్నారు.



# కాంటా చేసిన కదలని సంచులు

సదాశివనగర్, నవంబర్ 22 (ప్రజా జ్యోతి) : సదాశివనగర్ మండలం పద్మాజివాడి సొసైటీ పరిధిలోని పద్మాజివాడి, మల్లుపేట్ గ్రామాల్లో వరి ధాన్యం కాంటాలు చేసి రెండు వారాలు గడిచిన ఇంతవరకు తరలించకపోవడంతో రైతులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. రైతులు అధికారులకు సొసైటీ సిబ్బందికి విన్నవించుకున్న ఫలితం లేకపోవడంతో ఉమ్మడి సదాశివనగర్ మండల మాజీ జెడ్పిటిసి పడిగెల రాజేశ్వరరావుకు ఫోన్ ద్వారా సమస్యను వివరించారు. వెంటనే స్పందించిన రాజేశ్వరరావు పద్మాజివాడి వరి ధాన్యం కల్లాల కాడికి చేరుకొని సివిల్ సప్లై డిఎం తో ఫోన్లో మాట్లాడారు. ఎట్టి పరిస్థితిలో ధాన్యం తరలించాలని లేదంటే ఆందోళన దిగుతామని హెచ్చరించారు. డి ఎం ఈరోజు సాయంత్రం లోపుగా వరి ధాన్యాన్ని తరలిస్తామని అందుకు ఏర్పాట్లు చేశామన్నారు. బార్దాన్ కూడా లేదని చెప్పడంతో వెంటనే పంపిస్తున్నామని హామీ ఇచ్చారు. మల్లుపేట్ గ్రామానికి చెందిన రైతులు కలిసి తమకు కూడా లారీల రావడంలేదని ఆవేదన వ్యక్తం చేశారు. వెంటనే ట్రాన్స్పోర్ట్ కాంట్రాక్టర్ శ్రీరాములుతో మాట్లాడగా లారీలు వస్తున్నాయని సమాధానమిచ్చారు. 15 నిమిషాల్లో రైతుల వద్దకు వస్తానని ఆయన తెలిపారు. అంతేకాకుండా కాంటా చేసి రెండు మూడు వారాలు దాన్యం అలాగే ఉంచితే తూకంలో తేడా వచ్చి రైస్ మిల్లులు ఇబ్బందులు పెడుతున్నారని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. మాజీ జెడ్పిటిసితో పాటు టిఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి నాగాగౌడ్, టిఆర్ఎస్ సీనియర్ నాయకులు శ్రీనివాస్ రెడ్డి, నర్సారెడ్డి నర్సారెడ్డి రాజారెడ్డి, రాజారెడ్డి, నరసాపురం లింగం, మల్లుపేట్ టిఆర్ఎస్ అధ్యక్షుడు శ్రీనివాస్ రైతులు ఉన్నారు.

# కామారెడ్డి డిసిసి అధ్యక్షుడిగా ఏలే మల్లికార్జున్



కామారెడ్డి ప్రతినిధి నవంబర్ 22. (ప్రజాజ్యోతి) : తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ పరిధిలోని జిల్లా కాంగ్రెస్ కమిటీలను నూతన అధ్యక్షులను నియమిస్తూ కాంగ్రెస్ అధిష్టానం శనివారం ప్రకటన విడుదల చేసింది. ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి కేసి వేణుగోపాల్ ఈ మేరకు శనివారం అధికారికంగా ఉత్తర్వులు జారీ చేశారు. ఈ నూతన నియామకాలలో భాగంగా కామారెడ్డి జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడిగా ఏలే మల్లికార్జున్ నియమితులయ్యారు. కాగా ఈ పదవికి 30 మంది రేసులో ఉన్నట్లు తెలిసిందే. కామారెడ్డి జిల్లా డిసిసి అధ్యక్షుడిగా ఏలే మల్లికార్జున్ నియామకమైనట్లు తెలియగానే కాంగ్రెస్ నాయకులు సంబరాలు జరుపుకొని ఒకరికొకరు స్వీట్లు తినిపించుకున్నారు.

# రాజంపేట మండలంలో చీరల పంపిణీ ప్రారంభం



రాజంపేట నవంబర్ 22 (ప్రజా జ్యోతి) : రాజంపేట మండల వ్యాప్తంగా చీరల పంపిణీ కార్యక్రమం నేటి నుండి ప్రారంభమైంది. ప్రతి గ్రామంలో గ్రామ సంఘ అధ్యక్షులు, ప్రజాప్రతినిధుల ఆధ్వర్యంలో కార్యక్రమం సక్రమంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు పూర్తయ్యాయి. ప్రభుత్వం అందించిన ప్రత్యేక యాప్ ద్వారా ప్రతి మహిళా లబ్ధిదారురాలి ఫోటోను ఆన్లైన్‌లో తప్పనిసరిగా అప్లోడ్ చేయాల్సిన అవసరం ఉంది. ఇందుకోసం ఆధార్ కార్డు మరియు మొబైల్ ఫోన్ తప్పనిసరి అని అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా సోమవారం రోజున కొండాపూర్ గ్రామ రైతు వేదికలో జరిగే చీరల పంపిణీ కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొననున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఆదివారం, సోమవారం నిర్వహించనున్న ఈ కార్యక్రమాలకు పెద్ద సంఖ్యలో మహిళలు హాజరై ప్రభుత్వం అందజేస్తున్న ఈ సదుపాయాన్ని వినియోగించుకోవాలని గ్రామ సంఘాలు కోరుతున్నాయి. మండలంలోని అన్ని గ్రామాల్లో నిర్వహించనున్న చీరల పంపిణీ కార్యక్రమాలకు మహిళలు, గ్రామస్థులు, స్థానిక నాయకులు తప్పనిసరిగా హాజరు కావాలని నిర్వాహకులు సూచించారు. కార్యక్రమానికి సహకరిస్తున్న పాత్రికేయ మిత్రులకు నిర్వాహకులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.



## చిన్న మల్లారెడ్డి ప్రభుత్వ పాఠశాలలో
# కాంప్లెక్స్ మీటింగ్ రెండవ రోజు

కామారెడ్డి రూరల్, నవంబర్ 22, ప్రజా జ్యోతి : ప్రైమరీ లెవెల్ కాంప్లెక్స్ మీటింగ్ కి మండల విద్యాధికారి అయినా శ్రీ ఎల్లయ్య గారు హాజరై ఉపాధ్యాయులకు తగు సూచనలు సూచించారు ప్రతి విద్యార్థి కి చదవడం రాయడం రావాలి అని ఎఫ్ ఎల్ ఎస్ ఎక్సమ్ ఫిబ్రవరిలో మూడవ తరగతి విద్యార్థులకు ఉంటుందని ఏ బి సి గ్రేడులుగా విభజించి సి పిల్లల్ని ఏ గ్రేడ్ లోకి వచ్చే విధంగా ప్రోత్సహించి ఇంకా పిల్లలకి సృజనాత్మక విద్యను అందించి పిల్లల భవిష్యత్తుని బాగు చేయాలని సూచించారు ఈ కార్యక్రమంలో కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు సాయి రెడ్డి సెక్రటరీ హనుమండ్లు సీఆర్పీలు చిరంజీవి రాములు బాలయ్య కాళిదాస్ ఉపాధ్యాయులు హాజరు అయ్యారు.



## గ్రామ పరిపాలన ..
# ఉద్యోగుల ఆవిర్భావ సభకు తరలిరావాలి

కామారెడ్డి రూరల్, నవంబర్ 22, ప్రజా జ్యోతి : గ్రామ పరిపాలన అధికారుల దీర్ఘకాలిక సమస్యల పరిష్కారానికై ఈనెల 23న హైదరాబాద్ లోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో గ్రామ పరిపాలన ఉద్యోగ అసోసియేషన్ నూతన ఆవిర్భావ సభను ఏర్పాటు చేసినట్లు ఆ సంఘం రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రెటరీ చిరంజీవి ముదిరాజ్ కోరారు. జీపిఓ ఉద్యోగుల హక్కులను, ఆత్మగౌరాన్ని కాపాడుకోవడానికి ఈ సభలో చర్చించడం జరుగుతుందన్నారు. గ్రామ స్థాయి నుంచి రాష్ట్ర స్థాయి వరకు ఉద్యోగుల ఐక్యతను చేర్చి మహాశక్తిగా ఎదిగేందుకు కృషి చేస్తామని తెలిపారు. ఈ ఆవిర్భావ సభకు ముఖ్య అతిథులుగా రెవెన్యూ ఉద్యోగుల జేఏసీ రాష్ట్ర గౌరవ అధ్యక్షులు వి.అచ్చిరెడ్డి, డిప్యూటీ కలెక్టర్ల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రామకృష్ణ లు హాజరవుతారన్నారు. ఈ సభకు రాష్ట్ర నలుమూలల నుండి జీపీఓలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. దుబాషి మాణిక్యం, సూరజ్ కుమార్, సంజీవులు, అశోక్, భాస్కర్ రాజు సాయిలు, బలరామ్ రవి, సంతోష్ రెడ్డి, ప్రవీణ, పాల్గొన్నారు.



## గాంధారి మండలంలో
# కందిపంట పరిశీలన

*** రైతులకు పురుగు నివారణ సూచనలు**

గాంధారి, నవంబర్ 22 (ప్రజాజ్యోతి) : గాంధారి మండలంలోని కందిపంటల్లో శనివారం రోజు మండల వ్యవసాయ అధికారులు పంట పరిశీలన నిర్వహించరు. ఈ కార్యక్రమంలో ఏ ఈ ఓ నిఖిత, మండల వ్యవసాయ అధికారి రాజా లింగం పాల్గొన్నారు. పంట పరిశీలన సందర్భంగా, అధికారులు రైతుల వద్దకు వెళ్లి కాండం తొలిచే పురుగు మరియు ఆకు మడత పురుగు వంటి సమస్యలను గమనించారు. రైతులకు తగిన ఎరువులు, పేస్టిసైడ్ మరియు సస్య రక్షణ చర్యలు చేపట్టాలని సూచించారు. మండల వ్యవసాయ అధికారి రాజా లింగం మాట్లాడుతూ, "ప్రతి రైతు తన పంటను సక్రమంగా పరిశీలించాలి. సమస్యను ముందస్తుగా గుర్తించి తగిన చర్యలు తీసుకుంటే పంట నష్టం తక్కువగా ఉంటుంది" అని అన్నారు. ఈ పంట పరిశీలన ద్వారా స్థానిక రైతులు పంట రక్షణ పద్ధతులు, సమకాలీన నివారణ చర్యలపై అవగాహన పెంచుకున్నారు.

# ప్రభుత్వ దావఖానలను సద్వినియోగం చేసుకోండి



భిక్కనూరు, నవంబర్ 22 (ప్రజాజ్యోతి) : భిక్కనూరు మండలంలోని ప్రాథమిక ఆరోగ్య పరిధిలోని అన్ని గ్రామాలలో వైద్యాధికారి దివ్య ఆధ్వర్యంలో ప్రతినెల బుధవారం, శనివారం వ్యాధినిర్ధక టీకాల కార్యక్రమాన్ని నిర్వహిస్తారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని అన్ని ఉప కేంద్రాలలో చిన్నపిల్లలకు, గర్భిణీ స్త్రీలకు వ్యాధి నిరోధక టీకాలు ఇవ్వడం జరుగుతుంది. గర్భిణీ స్త్రీలు పౌష్టికాహారాన్ని తీసుకోవాలని, ప్రభుత్వ ఆసుపత్రులలో అందిస్తున్న సేవలను సద్వినియోగం చేసుకొని, రోగనిరథ శక్తిని పెంపొందించుకోవాలని పీహెచ్ఎన్ రాణి తగు సూచనలను ఇచ్చారు. ఈ కార్యక్రమం వైద్య విస్తరణ అధికారి వెంకటరమణ ఆధ్వర్యంలో ఏఎన్ఎంలు మరియు ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

# బీసీ సంఘాలన్నీ సంఘటితమైతేనే రిజర్వేషన్ సాధ్యం..!

* **డా.పోలం సైదులు**



రామారెడ్డి నవంబర్ 22 (ప్రజా జ్యోతి) : బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల విషయాన్నీ తెరమీదకు తెచ్చిన రేవంత్ ప్రభుత్వం న్యాయపరమైన చిక్కులు తలెత్తడంతో తెలంగాణ హైకోర్టు, సుప్రీం కోర్టు ఆదేశాల మేరకు రిజర్వేషన్లు 50 శాతం మించకూడదనే తీర్పులు వెలువడటంతో బీసీ రిజర్వేషన్లకు బ్రేక్ పడింది.ఈ నేపథ్యంలో... తెలంగాణ ప్రభుత్వం 50 శాతంలోపే రిజర్వేషన్లతోనే పంచాయతీ ఎన్నికలకు వెళ్ళాలని నిర్ణయించి నవంబర్ 22న జీవో 46ను జారీచేసి సర్పంచ్,వార్డు సభ్యుల రిజర్వేషన్ల విధివిధానాలు ఖరారుచేసి 50శాతానికి మించకుండా రిజర్వేషన్లపై మార్గదర్శకాలు జారీ చేసింది.ఎస్సీ,ఎస్టీ,బీసీ,మహిళ రిజర్వేషన్‌లను రొటేషన్ పద్ధతిలో అమలుచేయాలని,వందశాతం ఎస్టీలు ఉన్న గ్రామాల్లో సర్పంచ్,వార్డు సభ్యుల స్థానాలన్నీ ఎస్టీలకే రిజర్వ్ అవుతాయని స్పష్టం చేసింది.త్వరలోనే పంచాయతీ ఎన్నికల నోటిఫికేషన్ ఇచ్చి డిసెంబర్ మాసంలో ఎన్నికలు నిర్వహణ పూర్తిచేయాలనీ చూస్తుంది.దీనితో బీసీ రిజర్వేషన్ అంశం మళ్ళీ మొదటికి వచ్చిపడిందని చెప్పవచ్చు.పంచాయతీ ఎన్నికలలో పార్టీల గుర్తులుండవని అందరికీ తెలిసిందే.కానీ ప్రభుత్వం పార్టీపరంగా తాము బీసీలకు 42శాతం రిజర్వేషన్ కల్పిస్తామని చెప్పడం దేనికి నాందియో అర్థంగానీ పరిస్థితి. రాష్ట్రప్రభుత్వం బీసీల రిజర్వేషన్ విషయంలో కేంద్రప్రభుత్వంపై ఎలాంటి ఒత్తిడితేచ్చే కార్యక్రమాలకు నోచుకోకుండా కాలయాపనచేస్తూ రాజకీయాలు చేయడం బీసీలకు ఒకింత అసహనాన్ని గురించేస్తుందని చెప్పడంలో ఎలాంటి అనుమానం అక్కర్లేదు.

* **రిజర్వేషన్ సాధనలో బీసీల పాత్ర..!**

ఆర్థిక,రాజకీయ,సామాజిక, సాంస్కృతిక వ్యత్యాసాలతో కూడిన ఈ సమాజంలో వందల ఎకరాలతో,ఆర్థిక సంపదలతో,రాజకీయంగా రాజభోగాలు అనుభవిస్తూ ఉన్నవారు కొందరైతే,విద్య, ఉద్యోగ,రాజకీయ రంగాలలో జనాభా దమాషా ప్రకారం ప్రాతినిధ్యం లేక, భూమి లేని నిరుపేదలు,బుక్కెడు తిండికోసం అష్టకష్టాలు పడుతున్న తరుణంలో ఎక్కడున్నది సమానత్వం. అందుకే ఈ అసమానత్వాన్ని క్షుణ్ణంగా అధ్యయనం చేసిన అంబేద్కర్ రిజర్వేషన్ అనే అస్త్రాన్ని రాజ్యాంగంలో పొందుపరిచారు.ఇట్టి వర్గాలకు సక్రమంగా రిజర్వేషన్ అమలుకు నోచుకోలేనప్పుడు,అవసరానికి అనుగుణంగా సవరణలు చేస్తూ సామాన్యుల చెంతకు చేరనప్పుడు ప్రతిఘటించకతప్పదు. ప్రజాస్వామిక దేశంలో అందరికీ సమాన అవకాశాలు వస్తున్నాయా? అయితే 52 శాతంపైగా జనాభా కలిగిన బీసీలకు అందుతున్న రిజర్వేషన్ ఎంత? విద్యా, ఉద్యోగాలలో బీసీల స్థానమెక్కడా? రాజకీయ వెనకబాటుతనానికి కారణాలేంటి ? ఇలాంటిపలుప్రశ్నలకుపరిష్కారమార్గం ఒక్కటే.ముందు రాజ్యాంగబద్ధంగా ప్రజాస్వామిక విధానంలో జనాభా ప్రాతిపదికన చట్టసభలలో రావలసిన హక్కులు సాధించుకున్నప్పుడే అధికారికంగా ఇలాంటి సమస్యలు చర్చలకు తావునిచ్చి,పరిష్కార మార్గాలకు దారిచూపే అవకాశాలు ఉంటాయి.కావున బీసీలందరూ సంఘటితమై "పోరాడితే పోయేది ఏమీ లేదు,బానిస సంకెళ్లు తప్ప!" కావున ప్రతి బీసీ బిడ్డ తమస్వంత అస్తిత్వం కోసం,పోరాడలాల్సినవసరం ఎంతైనా ఉన్నది.

* **ప్రస్తుత రాజకీయాల గురించి...!**

చెప్పాలంటే "వ్రాస్తే రామాయణమంతా చెబితే మహాభారమంతా" ఉంటుందనడంలో నిజంలేకపోలేదు. రాష్ట్రంలో పలు రాజకీయపార్టీలు నెలకొని ఉన్నాయి.ఏ పార్టీ అయినా తమ స్వార్థ ప్రయోజనాల నిమిత్తం,సమయానికనుగుణంగా అధికారంలోకి రావడానికి,ఆధిపత్యం చెలాయించడానికి తక్షణమే ఎలాంటి నిర్ణయాలైనా తీసుకోవడానికి వెనకాడరని అందరికీ తెలిసిందే. అత్యధికశాతం కలిగిన బహుజనులే రాజ్యాధికారాన్ని చేపట్టే వీలున్నప్పుడు ఇన్నేళ్లయినా అలాంటి అవకాశం పొందలేక పోవడానికి కారణం రాజకీయ ఎత్తుగడలు ఏ మేరలో ఉంటాయో అర్థంగాక తప్పదు.అన్ని రాజకీయపార్టీలు బీసీల అనైఖ్యతకు పాటుపడి,వారి మధ్యనే చిచ్చుపెట్టి, "విభజించి పాలించు" అనే ధోరణికి ఒడిగడుతున్నాయన్న విషయం సైతం అందరికీ తెలిసిందే.అలాంటి ఉద్దేశ్యమే లేకపోతే పార్టీకొక బీసీ సంఘమెందుకు ?ఎన్నికలలో రాజకీయపార్టీలు వివిధ ఎత్తుగడలకు పాటుపడుతూ,మసిపూసి మారేడుకాయ చేసి,అధికార పీఠమెక్కి ధనార్జున ధ్యేయంగానే పనిచేస్తున్నారే తప్పా ! బీసీల గురించి పట్టింపేలేదు. ఇప్పటికే కొందరు బీసీ నాయకులు తీన్మార్ మల్లన్నతో కలిసి "బీసీ రాజ్యాధికార పార్టీ"పెట్టడం,ఆర్ కృష్ణయ్య మరియు జాజుల శ్రీనివాస్ గౌడ్ నేతృత్వంలో బీసీ జేఏసీ ఆవిర్భావం మరియు విశారధన్ మహారాజ్,జస్టిస్ ఈశ్వరయ్య,రిటైర్డ్ ఐఏఎస్ అధికారి చిరంజీవులు కలిసి బీసీ రిజర్వేషన్ సాధనసమితిని ఏర్పాటుచేయడం ఇంకా తెరమీదికిరాని పలు బీసీ సంఘాలు ఒంటరిగా పోరాటం చేయడం ఒకింత ఆందోళన కలిగించే విషయం.

**సమాజంలోని బహుజనులు..!**

అందరూ,ఎవరికివారు కులాల ప్రాతిపదికన ఒక్కటై,జనాభా ప్రాతిపదికన సీట్ల పంపకాలు చేసుకుంటే అధికారం అనేది బహుజనుల వశమవుతుంది.కానీ ఎందుకు ఆదిశలో పయనించలేకపోతున్నారో ఆలోచించాల్సిన అవసరం ఎంతైనా ఉన్నది.ఎప్పుడైతే నిస్వార్థపూరిత నాయకత్వంతో తమ జాతిపట్ల ప్రేమకలిగి అధికారదాహం లేకుండా రాజకీయాలకతీతంగా బీసీ మేధావులంతా ఒక్క త్రాటిపైకి వచ్చి ఎక్కడికక్కడ సభలు,సమావేశాలు ఏర్పాటుచేసుకుంటూ వాస్తవిక సమాచారంతో తమ ప్రజలను చైతన్య పరుస్తూ,ప్రస్తుతమున్న మాధ్యమాల వేదికలను ఉపయోగించుకొని ముందుకెళ్ళితే అనుకున్నది సాధ్యపడుతుంది. అంతేగాని ఆత్మగౌరవాన్ని తాకట్టుపెట్టి,స్వార్థపూరిత ఆలోచనలు కలిగి తమజాతిని రాజకీయంగా ఉపయోగించుకొని,పదవులకు అమ్ముడు పోవడం చేస్తే బీసీ సమాజానికి మేలు జరగకపోగా కీడును తలపెట్టే అవకాశాలు ఎక్కువగా ఉంటాయి. గతంతో పోలిస్తే సాంకేతిక రంగంలో ఎన్నో విప్లవాత్మకమైన మార్పులు చోటుచేసుకున్నాయి.సామాజిక మాధ్యమాల ద్వారా ఎక్కడ ఏమి జరుగుతుందో క్షణాల్లో అరచేతిలో ఫోన్ ద్వారా తెలుసుకుంటూ,సమాజంలో ఎప్పటికప్పుడు పరిణామాలను అంచనావేసే సామర్థ్యం కలిగి ఉన్నారు.కావున బీసీ సామాజిక వర్గానికి చెందినఉద్యోగులు,పరిశోధకులు,సామాజిక,వేత్తలు,మేధావులు ఒక్క త్రాటి పైకి వచ్చి,లక్ష్యాన్ని రూపొందించుకొని నెరవేరణకు ప్రణాళికాయుతంగా,అమలుకు నోచుకునే కార్యచరణ ఏర్పాటు చేసుకొని ముందుకు వెళ్లాల్సిన అవసరం ఎంతైనా ఉన్నది.సమాజంలో మేధావుల మౌనం,నిశ్శబ్దం అనేవి చాలా ప్రమాదకరం.కావున వాటిని విడనాడి సమాజ శ్రేయస్సు కాంక్షించి,సమాజాభివృద్ధికి దోహద పడాల్సిన ఆవశ్యకత ఉన్నది.స్వాతంత్ర్యం సంపాదించి ఏడు దశాబ్దాలు దాటినా,ఇప్పటికీ సమాజంలో అసమానత్వం ఎందుకు కొనసాగుతుంది?

* **రాష్ట్రంలో ఏ పల్లెలు తీసుకున్న..!**

అక్కడ సగానికిపైగా బీసీలు ఉంటారు. కానీ విద్య, ఉద్యోగ,ఆర్థిక, రాజకీయ రంగాలలో వెనకబాటుతనానికి కారణం ఏంటి? శాశించేస్థాయి కలిగి,ఆశించే విధానానికి స్వస్తి పలికే దెప్పుడు? ఇలా ఎన్నో సమస్యలకు పరిష్కారమార్గాలు రావాలన్నా,వారి పక్షాననిలిచి తగిననన్యాయం చేకూర్చాలంటే,జనాభా ప్రాతిపదికన తగినంత బీసీ సామాజికవర్గం చట్టసభలలో కొలువుదీరాలి.అలాగే అన్ని రంగాలలో వారికున్న హక్కుల మేరకు అవకాశాలు రావాలి.అంటే బీసీ సంఘాలన్నీ సంఘటితం ఐతే సాధ్యపడని అంశం ఏది ఉండదు అని గ్రహించి,ఆదిశగా పయణించాల్సిన సమయం ఆసన్నమైంది.బీసీలను అడ్డుపెట్టుకొని వెన్నుపోటు పొడవని నాయకులు ముందుకు వచ్చి,సమిష్టిగా నిర్ణయాలు తీసుకుంటూ,ప్రణాళికాయుతంగా ప్రయత్నాలు ముమ్మరం చెయ్యాల్సిన అవసరం ఎంతైనా ఉన్నది.

* **గ్రూపు రాజకీయాలకు...!**

తావివ్వకుండా జాతి క్షేమం,సంక్షేమం,అభివృద్ధికి పాటుపడే వారంతా ముందుకు వచ్చి ఉడుకు రక్తంతో ఉరకలు వేస్తున్న యువతకు సక్రమమైన మార్గనిర్దేశకాలు చేస్తూ,రాబోయే రాజకీయ ముప్పును పసిగడుతూ,సరైన దిశలో నిర్ణయాలు తీసుకుంటూ. ప్రతి పల్లెలలో నివసిస్తున్నా బీసీలకు సమాచారం అందేవిధంగా, ప్రతిఒక్కరూ బాధ్యతగా వ్యవహరించేందుకు తీసుకోవాల్సిన అన్నిరకాల జాగ్రత్తలు తీసుకుంటూనే ఒకవేదికను ఏర్పాటు చేసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉన్నది. న్యాయపరంగా మన హక్కులను సాధిస్తూ,మిగతా కులాల (బహుజనుల) అండతో రాజ్యాధికారాన్ని చేజిక్కించుకోవడానికి బాటలువేస్తూ,రాష్ట్ర సమగ్రాభివృద్ధికి దోహదపడాలని ఆశిద్దాం.

## రామారెడ్డి సెక్రెటరీకి సన్మానం



**రామారెడ్డి నవంబర్ 22 (ప్రజా జ్యోతి) : రామారెడ్డి గ్రామపంచాయతీ సెక్రటరీగా సుమారు గత ఐదు సంవత్సరాలుగా సేవలందించ క్రాంతి కుమార్ ఉద్యోగరీత్యా బదిలీలో భాగంగా ప్రమోషన్ పై జుక్కల్ సూపరిడెంట్ గా వెళ్తున్న సందర్భంగా గ్రామపంచాయతీ సిబ్బంది. మార్కెట్ కమిటీ డైరెక్టర్ పడిగల శ్రీనివాస్, మాజీ సర్పంచ్ సంజీవ్, సుంకోజి గంగాధర్, దోమల శ్రీధర్, కారోబార్ తోకల శ్రీధర్, ఈజీఎస్ రజిత,రోజా, జూనియర్ అసిస్టెంట్,గ్రామపంచాయతీ సిబ్బంది. తదితరులు ఘనంగా సన్మానం చేయడం జరిగింది.**



## ఎమ్మెల్యే కృషితో వెల్లుట్ల– గండిపేట్
# రోడ్డు పనులు పునః ప్రారంభం

ఎల్లారెడ్డి, నవంబర్, 22 (ప్రజా జ్యోతి) : ఎమ్మెల్యే మదన్మోహన్ సహకారంతో అటవీ శాఖ అనుమతులు లభించడంతో, సంవత్సరాలుగా నిలిచిపోయిన వెల్లుట్ల-గండిపేట్ అడవి ప్రాంతంలోని 4 కి.మీ బిటీ రోడ్డు పనులు పునఃప్రారంభమయ్యాయి. అడవి ప్రాంతంలో రహదారి పనులు ముందుకు సాగేందుకు అటవీ విభాగం అనుమతులు అత్యంత కీలకమైన నేపథ్యంలో, ఎమ్మెల్యే గారి ప్రత్యేక ప్రయత్నాలతో అనుమతులు మంజూరు కావడం స్థానికులకు ఎంతో ఉపశమనంగా మారింది.ప్రారంభ కార్యక్రమానికి ఆర్ఎంబీ డీఈ నారాయణ, ఆర్ఎంబీ ఏఈ ఐశ్వర్య హాజరై పనుల ప్రగతిని పరిశీలించారు. అడవి ప్రాంతంలో సాగుతున్న ఈ రహదారి పూర్తయితే, పరిసరంలోని 45 గ్రామాల మధ్య రాకపోకలు సులభతరం అవుతాయని, ప్రాంతీయ అభివృద్ధికి ఇది కీలకమైన మలుపు అవుతుందని అధికారులు పేర్కొన్నారు. స్థానిక గ్రామస్థులు రోడ్డు పనులు పునఃప్రారంభం కావడాన్ని హర్షిస్తూ, ఎమ్మెల్యే మదన్మోహన్ కృషిని ప్రశంసించారు. రోడ్డు పూర్తిగా అమలు అయితే తమ గ్రామాలకు కొత్త అవకాశాలు, వేగవంతమైన రవాణా, అభివృద్ధి మార్గాలు తెరుచుకుంటాయని ఆనందం వ్యక్తం చేశారు.

## సిరికొండ మండలం డిటిఎఫ్ అధ్యక్షుడిగా
# కె రవి ఏకగ్రీవంగా ఎన్నిక



నిజామాబాద్ రూరల్: నవంబర్ 22 (ప్రజా జ్యోతి) : సిరికొండ మండలం డిటిఎఫ్ నూతన కమిటీ శనివారం ఏర్పాటు చేశారు. సిరికొండ ప్రాథమిక పాఠశాలలో డిటిఎఫ్ జిల్లా అధ్యక్షుడు బాలయ్య ఆధ్వర్యంలో ఎన్నికల సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సమావేశంలో డిటిఎఫ్ కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగిందని జిల్లా అధ్యక్షుడు బాలయ్య తెలిపారు. సిరికొండ మండల డిటిఎఫ్ అధ్యక్షుడిగా కే రవి ప్రధాన కార్యదర్శిగా లింగయ్య, ఉధ్యక్షుడిగా టి సుధీర్ కార్యదర్శి నరేష్ ను ఎన్నుకోవడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కారంలో డి టి ఎఫ్ చిత్తశుద్ధితో కృషి చేస్తుందని అలాగే ముందుంటుందని తెలిపారు.

## నిజామాబాద్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడిగా
# కాట్పల్లి నాగేశ్వర్రెడ్డి ఎన్నిక



నిజామాబాద్ రూరల్, నవంబర్ 22( ప్రజా జ్యోతి) : నిజామాబాద్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడిగా కాట్పల్లి నాగేష్ రెడ్డిని అధిష్టానం శనివారం ఎంపిక చేయడంతో రూరల్ మండలాల్లో కాంగ్రెస్ కార్యకర్తల్లో ఆనంద ఉత్సవం వెలివేరిసింది. మోపాల్ మండల మైనార్టీ అధ్యక్షుడు అబ్దుల్ అహ్మద్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడిగా ఎన్నికైన కాట్పల్లి నాగేశ్వర్రెడ్డికి శుభాకాంక్షలు తెలిపారు. అన్నివేళలా పార్టీకి కార్యకర్తలకు సహాయ సహకారాలు అందించాలని అబ్దుల్ అహ్మద్ విజ్ఞప్తి చేశారు.

# సర్పంచి ఎన్నికల్లో యువ ఓటర్లే నిర్దేశకులు : గోత్రాల

*** గ్రామాల్లో సర్పంచ్ గా పోటీ చేయాలంటే డబ్బే?**

*** మద్యం ప్రియులకు కలిసి రానున్న ఎన్నికల కాలం?**

బిక్కనూరు నవంబర్ 22. (ప్రజాజ్యోతి) : భిక్కనూరు మండలం జంగంపల్లి గ్రామంలో తెలంగాణ ఎంపీసీ రిజర్వేషన్ పోరాట సమితి రాష్ట్ర కన్వీనర్ గోత్రాల శివశంకర్ మాట్లాడుతూ... దోపిడీదారుల నుండి బానిస సంకెళ్లను తెంచుకొని స్వపరిపాలన దిశగా అడుగులు వేసే తరుణం ఎన్నికల సమయం అన్నారు.

*** ముఖ్యంగా గ్రామాల్లో ఎన్నికలు**

పోరాడి తెచ్చుకున్న తెలంగాణలో గ్రామాలలో రాజకీయ వ్యవస్థ కుంటుపడుతుంటే, నిద్రావస్థలో ఉన్న యువత ఇకనైనా మేలుకొని ప్రజా సమస్యల పట్ల పట్టు ఉండి, ప్రజలకు అందుబాటులో ఉండే సమర్థవంతమైన ఆలోచన విధానం కలిగిన నాయకుడిని



ఎన్నుకునే సదవకాశం యువతకు ఉన్నప్పటికీ, ఎవరికి వారే మాకెందుకులే అని మౌనంగా ఉండడంతో అవినీతిపరులకు అందలం ఎక్కి అవకాశం దొరుకుతుంది. డబ్బు మరియు మద్యంతో సామాన్యుడికి గాలం ముఖ్యంగా గ్రామాలలో ఎన్నికల సమయంలో పేద, మధ్యతరగతి వారిని ఆసరాగా చేసుకుని మద్యం మరియు డబ్బు ఎరగా చూపి వారి ఓట్లను దోపిడీ చేస్తున్న అవినీతిపరులను ఎండగట్టే సమయం ఆసన్నమైంది,కాబట్టి ప్రతి ఒక్కరు ఎన్నికల పట్ల అవగాహన కలిగి ఉండి సమర్థవంతమైన నాయకుడిని ఎన్నుకునే దిశగా పని చేయాలి.

*** ప్రశ్నించే అలవాటు చేసుకోవాలి**

గ్రామీణ ప్రాంతాల్లో మద్యం, డబ్బు, సరుకులు పంపిణీ చేస్తూ పేద, మధ్యతరగతి మరియు నిరక్షరాస్యులను ఆసరాగా చేసుకుని ఓట్లు దండుకోవాలి అనుకునే, అవినీతిపరులైన నాయకులకు చెక్ పెట్టే విధంగా చైతన్యవంతంగా ఆలోచించి వారు పెట్టే ప్రలోభాలకు లొంగకుండా యువకులు మరియు మేధావులు ప్రజలను చైతన్యవంతం చేసే దిశగా ప్రశ్నించే తత్వాన్ని అలవాటు చేసుకుని, సమర్థవంతమైన నాయకుడిని ఎన్నుకునే సదవకాశాన్ని వినియోగించుకొని గ్రామీణ అభివృద్ధికి యువత కృషి చేయాల్సిన అవసరం ఎంతైనా ఉంది అని గోత్రాల శివశంకర్ తెలిపారు.

# నేటి నుండే ఇందిరాగాంధీ మహిళా శక్తి చీరల పంపిణీ

*** కాంగ్రేస్ పార్టీ మండలధ్యక్షుడు మోబిన్ ఖాన్..**

రెంజల్, నవంబర్ 22 (ప్రజాజ్యోతి) : రెంజల్ మండలంలో ఇందిరా గాంధీ మహిళా శక్తి చీరల పంపిణీ ఈరోజు (ఆదివారం) నుండి ప్రారంభమైందని కాంగ్రేస్ పార్టీ మండలధ్యక్షుడు మోబిన్ ఖాన్ ఒక ప్రకటనలో తెలిపారు. ప్రభుత్వం నుండి మంజూరైన చీరలను మండలంలోని అన్ని గ్రామ పంచాయతీలకు చేరవేసి పంపిణీకి సిద్ధం చేసినట్లు తెలిపారు. 18 ఏళ్ల పైబడిన ప్రతి మహిళకు చీరలు ఇవ్వనున్నట్లు అయన వెల్లడించారు. గ్రామాల్లో ఐకెపి సిసిఎస్, గ్రామ పంచాయతి కార్యదర్శులు, వివోఏలు, గ్రామ పెద్దల సమక్షంలో పంపిణీ జరుగుతుందని తెలిపారు. మహిళలు ఆధార్ కార్డుతో గ్రామ పంచాయతీ కార్యాలయాలకు హాజరై, ఆన్‌లైన్ కంటి ధృవీకరణ అనంతరం చీరలు పొందవచ్చని సూచించారు. ఈ కార్యక్రమం విజయవంతానికి గ్రామ



పెద్దలు, సంఘ బాధ్యులు, గ్రామస్తులు సహకరించాలని ఆయన కోరారు.

# అర్హులకు అందిన ఇందిరమ్మ ఇండ్ల ప్రోసింగ్ కాపీలు

బాల్కొండ ఆర్ సి, ప్రజా జ్యోతి, నవంబర్ 22 : నిజామాబాద్ జిల్లా వేల్పూర్ మండలం రామన్నపేట గ్రామంలో ప్రభుత్వ ప్రజా సంక్షేమ పథకాలలో భాగంగా అర్హులైన గృహ రహిత కుటుంబాలకు ఇండ్ల నిర్మాణం కోసం కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇండ్ల పథకంలో ప్రొజెక్టింగ్ కాపీలను అధికారుల చేతుల మీదుగా లబ్ధిదారులకు శనివారం రోజునఅందజేశారు. స్థానిక గ్రామ కార్యాలయంలో సంబంధిత గ్రామం నుండి ఎంపికైనలబ్ధిదారులు పాల్గొన్నారు. ముందస్తుగా పరిశీలన, ధృవీకరణ చేసిన తర్వాత ఎంపికైన వారికి పథకం వివరాలతో కూడిన ప్రొజెక్టింగ్ కాపీలను అధికారుల బృందం అందించారు. ఈ సందర్భంగా గ్రామ ఇన్చార్జ్ మోహన్ రెడ్డి శోభన్ రెడ్డి, భూమేశ్వర్ మహేందర్ డాక్టర్ కిషన్ చిన్నయ్య నితీష్ సాగర్ శ్రీనివాస్



గౌడ్ పంచాయతీ సెక్రెటరీ కరోబార్ పాల్గొన్నారు లబ్ధిదారులు 1)వేముల లతా 2)ఎత్తిన దివ్య3) కంటే దేవతి నరేందర్ 4)తలారి లతా 5)అలుక రమ్య 6)నేరెళ్ల కళావతి 7)జగర్ల స్వాతి 8)చెంది సరిత 8 కుటుంబాలు ఇందిరమ్మ ఇండ్ల ప్రోసింగ్ కాపీలు అందజేయడంతోఆనందం వ్యక్తం చేస్తూ, తమకు కలల ఇల్లు కట్టుకునే అవకాశం ఇచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలిపారు. ప్రభుత్వం ఇల్లు కలలని సాకారం చేయడానికి తీసుకుంటున్నచర్యలు ప్రశంసనీయం అని ప్రజలు అభిప్రాయపడ్డారు. ఇకపై నిర్మాణ పనులు వేగం అందుకోవాలని, నిధుల మంజూరులో ఆలస్యం లేకుండా చర్యలు చేపట్టాలని లబ్ధిదారులు కోరుతున్నారు. స్థానిక ప్రజా ప్రతినిధులు, నాయకులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.



# రైతును రాజు చేసింది కాంగ్రెస్ ప్రభుత్వం

* **కాంగ్రెస్ ప్రభుత్వం తోనే అభివృద్ధి,సంక్షేమం**
* **ఆరోగ్య ప్రాథమిక కేంద్రాలను ప్రారంభించిన ఎమ్మెల్యే భూపతి రెడ్డి**

నిజామాబాదు రూరల్, నవంబర్ 22 (ప్రజా జ్యోతి): తెలంగాణ రాష్ట్రంలో రైతులను రాజు చేసింది కాంగ్రెస్ ప్రభుత్వమని నిజాంబాద్ రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ రేకులపల్లి భూపతిరెడ్డి అన్నారు. డిచ్పల్లి మండలంలోని బర్ధిపూర్,ధర్మారం, నడిపల్లి గ్రామాలలో శనివారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను ప్రారంభించి. అనంతరం ఆయన మాట్లాడుతూ.. గత ప్రభుత్వం వ్యవసాయం దండగ, సన్న వడ్లను వేయరాదని అన్నారు. కానీ కాంగ్రెస్ ప్రభుత్వం రాగానే వ్యవసాయాన్ని ఆధునిక పద్ధతులు అభివృద్ధి చేసి, రైతును రాజు చేసిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికి దక్కుతుందని ఎమ్మెల్యే భూపతిరెడ్డి అన్నారు. డిచ్పల్లి మండలం రాంపూర్ గ్రామంలో శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయాన్ని ప్రారంభించారు. రాంపూర్ గ్రామానికి ఇప్పటివరకు 12 కోట్ల నిధులు కేటాయించానని, పనులు కూడా చివరి దశలో ఉన్నాయని గుర్తు చేశారు. ఆరేపల్లి గ్రామంలో అంగన్వాడి భవనానికి, బీటీ రోడ్డుకు శంకుస్థాపన చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన రెండు సంవత్సరాలు లోనే మహిళలకు వడ్డీ లేని రుణాలు, 200 యూనిట్ల ఉచిత కరెంటు, రేషన్ కార్డులు ఉచిత సన్న బియ్యం, ఇందిరమ్మ ఇండ్లు, ఇందిరా శక్తి క్యాంటీన్లు, సోలార్ ప్లాంట్లు, బస్సులు, వంటివి ఇచ్చామని అన్నారు. మహిళా సంఘాలు సిండికేట్ గా ఏర్పడి బస్సులను కొని ఆర్టీసీకి అద్దెకి ఇస్తే, నెల నెల డబ్బులు వస్తాయని ఆయన అన్నారు. రైతులకు రుణమాఫీ, రైతు భరోసా, బోనస్ వంటి సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నామని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో ప్రతి ఒక్కరు కాంగ్రెస్ వైపే చూస్తున్నారని అన్నారు. మొన్న జరిగిన జూబ్లీహిల్స్ ఎన్నికల్లో బీజెపి బీఆర్ఎస్ రెండు కలిసి పని చేశాయని, కాంగ్రెస్ పార్టీని ఓడించడానికి కుట్ర పన్నాయని అన్నారు. ప్రజలు మాత్రం కాంగ్రెస్ వైపే ఉండి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిని గెలిపించారాని అన్నారు. వచ్చే స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను సర్పంచులుగా, ఎంపిటిసిగా,జడ్పీటీసీగా గెలిపించాలని ఆయన ప్రజలను కోరారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను ప్రారంభించిన అనంతరం కళ్యాణ లక్ష్మి చెక్కులను, సీఎంఆర్ఎఫ్ చెక్కును పంపిణీ చేయడం జరిగింది. అలాగే బర్ధిపూర్ ధర్మారం నడిపల్లి గ్రామాలకు ఆరోగ్య సబ్ సెంటర్లు ఉండడంవల్ల గర్భిణీలకు, వృద్ధులకు, రోగగ్రస్తులకు వెను వెంటనే చికిత్స ఉంటుందని తెలిపారు. సరైన సమయంలో వైద్యం అందుతుందని, అలాగే ఇక్కడ ఆధునిక సదుపాయాలతో పాటు ల్యాబ్ కూడా ఉందని అన్నారు. బిఆర్ఎస్ పార్టీ ఫామ్ హౌస్ కి పరిమితం అయిందని, కేటీఆర్ ను త్వరలో జైలుకు పంపడం ఖాయమని అన్నారు. కెసిఆర్ వారి కుటుంబం తెలంగాణను దొంగల దోచుకున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ ముప్పగంగారెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు పోలసాని శ్రీనివాస్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు అమృతపూర్ గంగాధర్, కంచెటి గంగాధర్, సామ్ సన్, వాసు బాబు, ఈగ నారాయణ రెడ్డి, సతీష్ రెడ్డి, భాస్కర్,సొసైటీ చైర్మన్లు డైరెక్టర్లు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## పోలీసు విధులకు ఆటంకం వారిపై కేసు నమోదు

* **ఎస్సై పి. రాజశేఖర్**



రామారెడ్డి, నవంబర్ 22 (ప్రజా జ్యోతి) : రామారెడ్డి మండలం మద్దికుంట గ్రామానికి చెందిన వ్యక్తిని అదుపులోకి తీసుకోవడానికి ఆంధ్రప్రదేశ్ పోలీస్ భీమవరం రూరల్ పోలీస్ స్టేషన్ సిబ్బంది శుక్రవారం (21) న రాత్రి 8 గంటలకు మద్దికుంట గ్రామానికి చెందిన వ్యక్తి గడ్డాపురం రమేష్‌ను మద్దికుంట గ్రామం లో అదుపులోకి తీసుకున్నారు. తదుపరి అతని బంధువులు రామారెడ్డి పోలీస్ స్టేషన్ లో అర్ధరాత్రి సుమారు నాలుగు గంటల పాటు గందరగోళం సృష్టించి పోలీసులపై వాగ్వాదానికి దిగారు. పోలీసు ల విధులకు ఆటంకం కలిగించినందున ఈ సంఘటనకు సంబంధించిన మద్దికుంట గ్రామానికి చెందిన 10 మంది పై కేసు నమోదు చేశారు. కేసుకు సంబంధించిన వ్యక్తులు రఘుపతి, రాములు, నరసయ్య, అంజల్ రెడ్డి, బాలరాజు, సంజీవ్, రామస్వామి,సురేష్, మరియు మిగతా ఇద్దరు వ్యక్తులను అదుపులోకి తీసుకోవడం జరుగుతుందని, దర్యాప్తు చేపట్టి కేసు నమోదు చేయడం జరిగిందని స్థానిక ఎస్సై పి. రాజశేఖర్ తెలిపారు.




## బాధిత కుటుంబాలకు పరామర్శ : మాజీ విప్

* **పదవిలో లేకున్నా కార్యకర్తలను మరవని నేత**
* **జననేత గా ప్రజల్లో ప్రత్యేక గుర్తింపు**
* **కార్యకర్తల కోసం బిఆర్ఎస్ అహర్నిశలు పనిచేస్తుంది**

భిక్కనూరు నవంబర్ 22(ప్రజాజ్యోతి) : భిక్కనూర్ మండలంలో బిఆర్ఎస్ పార్టీకి చెందిన కార్యకర్తలు వేరువేరు కారణాలతో మరణించడంతో వారి కుటుంబాలను పరామర్శించడానికి బిఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే గంప గోవర్ధన్ పాత హరిజనవాడ కు చెందిన దప్పు రాజయ్య ఇటీవల అనారోగ్య కారణాలతో మరణించగా వారి కుటుంబాన్ని పరామర్శించి, అదేవిధంగా కాచాపూర్, భాగిర్తి పల్లి గ్రామాలలో కూడా బాధిత కుటుంబాలను పరామర్శించి పారితోషికం ఇవ్వడం జరిగింది. బాధిత కుటుంబాలకు పార్టీ అండదండలు ఎల్లవేళలా ఉంటాయని, కార్యకర్తల కుటుంబాలను అన్ని రకాలుగా ఆదుకుంటామని ఆయన హామీ ఇచ్చారు. పార్టీ అధికారంలో ఉన్నా, లేకున్నా కార్యకర్తల బాగోగులు చూడడంలో పార్టీలోని నాయకులంతా ఒకే మాటపై ఉంటామని కార్యకర్తల శ్రేయస్సు పార్టీకి ఆయువుపట్టు అన్నారు.



## నేటి నుండే ఇందిరాగాంధీ మహిళా శక్తి చీరల పంపిణీ

ఎడపల్లి, నవంబర్ 22 (ప్రజాజ్యోతి) : ఎడపల్లి మండలంలో ఇందిరా గాంధీ మహిళా శక్తి చీరల పంపిణీ ఈరోజు (ఆదివారం) నుండి ప్రారంభమైందని మండల ఐకెపి ఏపిఎం రాజేందర్ తెలిపారు. ప్రభుత్వం నుండి మంజూరైన 12,120 చీరలను మండలంలోని 17 గ్రామ పంచాయతీలకు చేరవేసి పంపిణీకి సిద్ధం చేసినట్టు తెలిపారు. 18 ఏళ్ల పైబడిన ప్రతి మహిళకు చీరలు ఇవ్వనున్నట్లు రాజేందర్ వెల్లడించారు. గ్రామాల్లో ఐకెపి సిసిఎస్, గ్రామ పంచాయతి కార్యదర్శులు, వివోఏలు, గ్రామ పెద్దల సమక్షంలో పంపిణీ జరుగుతుందని తెలిపారు. మహిళలు ఆధార్ కార్డుతో గ్రామ పంచాయతీ కార్యాలయాలకు హాజరై, ఆన్‌లైన్ కంటి ధృవీకరణ అనంతరం చీరలు పొందవచ్చని సూచించారు. ఈ కార్యక్రమం విజయవంతానికి గ్రామ పెద్దలు, సంఘ బాధ్యులు, గ్రామస్తులు సహకరించాలని ఆయన కోరారు.

# తెలంగాణ విశ్వవిద్యాలయ పరిధిలోని డిగ్రీ పరీక్షల్లో నలుగురు డిబార్

నిజామాబాదు రూరల్: నవంబర్, 22 (ప్రజా జ్యోతి) : తెలంగాణ విశ్వవిద్యాలయ పరిధిలోని డిగ్రీ సీ బీ సీ ఎస్ ఒకటవ,మూడవ,ఐదవ, సెమిస్టర్ (రెగ్యులర్) మరియు రెండవ, నాల్గవ, ఆరవ, సెమిస్టర్ (2021, 2022, 2023, 2024, 2025 బ్యాచ్‌ల) బ్యాక్ లాగ్ థియరీ పరీక్షలు ఉమ్మడి జిల్లా వ్యాపితంగా 30 సెంటర్లలో జరుగుచున్నవి. మూడవ రోజు ఉదయం జరిగిన పరీక్షలకు 5725 మంది విద్యార్థులు ఉండగా 5478 మంది విద్యార్థులు హాజరు అయ్యారు 246 మంది విద్యార్థులు గైరాజరయ్యారు. మధ్యాహ్నం జరిగిన పరీక్షలకు 6042 మంది విద్యార్థులు ఉండగా 5609 మంది విద్యార్థులు హాజరు కాగా 430 మంది విద్యార్థులు గైరాజరయ్యారు. ఉదయం మధ్యాహ్నం జరిగిన పరీక్షల్లో కాపీయింగ్ కు పాల్పడిన నలుగురు విద్యార్థులను డిబార్ (గిరిరాజ్ గవర్నమెంట్ డిగ్రీ కాలేజ్ లో ఒక్కరు, మంజీరా డిగ్రీ కాలేజ్ లో ఒకరు మోర్తాడ్ గవర్నమెంట్ డిగ్రీ కాలేజ్ లో ఇద్దరు ) చేసినారని ఆడిట్ సెల్ డైరెక్టర్ ఆచార్య గంటా చంద్రశేఖర్ తెలిపారు.

# సిరికొండలో రాజకీయ హీట్ పెరుగుతోంది

*** కాంగ్రెస్ తరపున సర్పంచ్‌గా గ్యామ శోభన్ బరిలోకి దించాలని ప్రజల డిమాండ్**



నిజామాబాదు రూరల్: నవంబర్, 22 (ప్రజా జ్యోతి) : గ్రామ పంచాయతీ ఎన్నికల సందడి మొదలైన వెంటనే సిరికొండలో రాజకీయ చర్చలు ఉధృతం అయ్యాయి. ముఖ్యంగా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిత్వంపై గ్రామ ప్రజలు కొందరు తమ అభిప్రాయాన్ని వెలిబుచ్చుతున్నారు. గ్రామస్థుల మాటల్లో "ఈసారి కాంగ్రెస్ తరపున గ్యామ శోభన్ ను సర్పంచ్ అభ్యర్థిగా నిలబెట్టాలి" అన్న కోరిక స్పష్టంగా వినిపిస్తోంది.గ్యామ శోభన్ గ్రామ అభివృద్ధి పట్ల చూపిన అంకితభావం, గ్రామస్తులందరికీ అందుబాటులో ఉండే మానవతా సేవ, సమస్యలు వచ్చినప్పుడు ముందుండి పరిష్కరించే ధోరణి ప్రజల్లో విశ్వాసాన్ని పెంచిందని స్థానికులు చెబుతున్నారు. గత కొన్నేళ్లుగా గ్రామంలో ఉన్న మౌలిక సదుపాయాల లోపాలు, డ్రైనేజీ సమస్యలు, రోడ్ల దుస్థితి వంటి అంశాలపై శోభన్ నిరంతరం పర్యవేక్షించి అధికారులకు విజ్ఞప్తులు చేసిన విషయాలను ప్రజలు గుర్తు చేస్తున్నారు.గ్రామ పెద్దలు మాట్లాడుతూ "సిరికొండను మోడల్ గ్రామంగా తీర్చిదిద్దగల సామర్థ్యం శోభన్ కు ఉంది. యువశక్తి, నిజాయితీ, సేవాభావం ఆలిన్ వన్" అని ప్రశంసిస్తున్నారు. స్థానిక మహిళలు కూడా శోభన్ పట్ల విశ్వాసాన్ని వెలిబుచ్చారు. మహిళల గ్రూపుల కోసం స్వయం సహాయక సంఘాల అభివృద్ధి, సిరికొండ గ్రామంలో పలు అభివృద్ధి సమస్యపై తీసుకున్న చర్యలు ప్రజల్లో సానుకూలత పెంచాయని పేర్కొన్నారు. గ్రామ యువత మాట్లాడుతూ "మా గ్రామానికి మార్పులు రావాలంటే యువ నాయకత్వం అవసరం. శోభన్ ముందు ఉండాలి. కాంగ్రెస్ కూడా ప్రజల కోరికను గౌరవించాలని మేము కోరుతున్నాం" అని వెల్లడించారు.రాబోయే రోజుల్లో పార్టీ హైకమాండ్ నిర్ణయం తీసుకుంటుందనే వార్తలు వినిపిస్తున్నాయి. కానీ గ్రామ ప్రజల అభిప్రాయం ఇప్పటికే స్పష్టమైంది "సిరికొండ సర్పంచ్ పోటీలో కాంగ్రెస్ పార్టీ తరపున గ్యామ శోభన్ కావాలి అని అంటున్నారు!"కానీ రిజర్వేషన్ ఏ విధంగా ఉంటుందో అని సర్పంచుల అభ్యర్థులు ఆందోళనలో ఉన్నారు.



# పేద కుటుంబాలకు పెద్ద సహాయం

బాల్కొండ ఆర్.సి, ప్రజా జ్యోతి, నవంబర్ 22 : నిజామాబాద్ జిల్లా వేల్పూర్ మండల్ రమన్న పెట్ గ్రామంలోపేద కుటుంబాల ఆర్థిక భరోసా కోసం ప్రభుత్వం అమలు చేస్తున్న సీఎంఆర్ (చీఫ్ మినిస్టర్ రిలీఫ్) చెక్కుల పంపిణీ కార్యక్రమం శనివారం ఘనంగా జరిగింది. స్థానిక నాయకుడు రమన్న పేట ఇన్చార్జ్ మోహన్ రెడ్డి ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొని అర్హులైన లబ్ధిదారులకు చెక్కులను అందజేశారు. సుమారు 24 వేల చెక్కు లబ్ధిదారులకు పంపిణీ చేయడం జరిగిందని గ్రామ ఇన్చార్జ్ మోహన్ రెడ్డి ప్రభుత్వ సంక్షేమ పథకాలు నిజంగా అర్హులైనవారికి చేరుతూ ఉండటం ఆనందకరమని తెలిపారు. ఏ కుటుంబం కూడా ఆర్థిక ఇబ్బందులతో ఇరుక్కుపోకూడదన్న లక్ష్యంతో సీ ఎం ఆర్ చెక్కులు కీలకమైన సహాయంగా నిలుస్తున్నాయని ఆయన అన్నారు. లబ్ధిదారులు తమ సమస్యలను నేరుగా ప్రభుత్వానికి తెలియజేసి పొందిన ఈ ఆర్థిక సాయాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత గ్రామ కాంగ్రెస్ నాయకులు శోభన్ రెడ్డి భూమేశ్వర్ మహేందర్ ఎలుకల శ్రీనివాస్ గౌడ్ డాక్టర్ కిషన్ ప్రజాప్రతినిధులు, స్థానిక ప్రజలు పెద్ద సంఖ్య పాల్గొన్నారు. చెక్కులు అందుకున్న లబ్ధిదారులు ప్రభుత్వానికి, స్థానిక నేతలకు కృతజ్ఞతల తెలిపారు

# కోతుల బెడదతో ప్రజలకు విముక్తి కల్పించాలి



ఇందల్వాయి, నవంబర్ 22,(ప్రజాజ్యోతి న్యూస్): ఇందల్వాయి మండల కేంద్రంలోని ప్రజలను కోతుల బెడద నుండి ప్రజలకు విముక్తి కల్పించాలని ఏఐ.ఎం. ఐ. ఎం అధినేత హైదరాబాద్ పార్లమెంట్ సభ్యులు అసదుద్దీన్ ఓవైసీకి సమాచారం అందించడంతో ఆయన ఆదేశాల మేరకు ఇందల్వాయి ఫారెస్ట్ అధికారికి, తాహసిల్దార్ వెంకట్రావు గారికి కలిసి వినతి పత్రాన్ని శనివారం అందించడం జరిగిందని ఇందల్వాయి ఎంఐఎం అధ్యక్షుడు సలీం శనివారం అన్నారు.ఈ సందర్భంగా కోతుల భారీ నుండి ప్రజలకు విముక్తి కల్పించాలని కోరారు. కోతులు గుంపులు గుంపులుగా చేరి గ్రామ ప్రజలపై విరుచుకుపడుతున్నాయని ఇల్లు దుకాణాలు, తిను బండారాలు, వస్తువులను ఎత్తుకెళ్లడంతో పాటు పండ్లు కూరగాయలు ధ్వంసం చేస్తూ ప్రజలపై దాడులకు దిగుతూ గాయపరిస్తున్నాయి. కోతుల నియంత్రణ కోసం అధికారులు చేపట్టాలని అయన డిమాండ్ చేశారు. అడవిలో ఆహారం లభించక గ్రామంలోకి చొరబడి దాడులకు పాల్పడుతున్నాయని కోతుల బెడద తీవ్రం కావడంతో కొంతమంది టపాసులు దశాబ్దాలు చేసి వాటిని వేస్తున్నారు. వాటి నియంత్రణ కోసం చర్యలు చేపట్టాలని కోతుల బెడద నుండి రక్షణ కల్పించి కోతులను బంధించి అటవీ ప్రాంతాలలో తరలించాలని డిమాండ్ చేశారు. కోతుల వల్ల చాలా ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందని వాటి నియంత్రణ కోసం ప్రత్యేక చర్యలు చేపట్టాలని కోరారు. తీవ్రమైన కోతుల బెడద కారణంగా కిరాణా షాప్ లు, పండ్ల దుకాణదారులు, షాపులోని వస్తువులకు రక్షణగా జాలీల ను ఏర్పాటు చేసుకుంటున్నారు. కోతుల బెడదతో ఇల్లు ధ్వంసం అవుతున్నాయని ఆరుబయట ఎండబెట్టిన పప్పు దినుసులు ఇతర ఆహార పదార్థాలు సైతం వదలటం లేదు కోతుల బెడద రోజురోజుకు ఎక్కువ కావడంతో ప్రజలు భయాందోళనకు గురవుతున్నారని ఆయన తెలిపారు. అటవీ శాఖ అధికారులు పట్టించుకోని అడవిలో పండ్ల తోటను పెంచి కోతుల బెడద నుండి ప్రజలకు విముక్తి కల్పించి చర్యలు చేపట్టాలని అధికారులను కోరడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో నిజామాబాద్ ఎంఐఎం అధ్యక్షుడు లతీఫ్, డిచ్పల్లి ఎంఐఎం అధ్యక్షుడు వకీల్ ముస్లిం పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## యూత్ కాంగ్రెస్ నాయకుడి కుటుంబాన్ని పరామర్శించిన ముత్యాల సునీల్ కుమార్

బాల్కొండ ఆర్ సి, ప్రజా జ్యోతి, నవంబర్ 22 : నిజామాబాద్ జిల్లా భీంగల్ మండల కేంద్రానికి చెందిన యూత్ కాంగ్రెస్ నాయకుడు వాక మహేష్ వాళ్ళ నాన్న వాక శివప్రసాద్ కు ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయాలయ్యాయి. ఈరోజు ఆయనను బాల్కొండ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ముత్యాల సునీల్ కుమార్ పరామర్శించి క్షేమ సమాచారాన్ని తెలుసుకున్నారు. కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు జై జై నరసయ్య మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బుదిరే స్వామి మల్లెల లక్ష్మణ్ కన్నె సురేందర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.




## చింటూ చికెన్ మటన్ షాప్ మీకు అన్ని విధాల సహకరించబడుతుంది






ఇందల్వాయి (ప్రజా జ్యోతి న్యూస్) నవంబర్ 22 : ఇందల్వాయి మండల కేంద్రంలోని ఇందల్వాయి కమాన్ వద్ద అన్ని శుభకార్యాలకు మీరు అనుకున్న విధంగా మటన్ చికెన్ అందించబడుతుంది. అని ప్రొప్రైటర్ సయాజి తెలపడం అయినది. మీ విలువెంట ఉండి మీ శుభకార్యాలకు మంచి చెడులకు మేము అందించే చికెన్ మటన్ కు ఆర్డర్లు తీసుకోబడును. ప్రతి ఒక్కరూ మా యొక్క మటన్ చాపలు సందర్శించాలని మా దగ్గర లభించే చికెన్ మటన్ తీసుకువెళ్లాలని సరైన ధరల్లోనే మీకు అందించబడుతుందని ప్రోపరేజి తెలపడం అయినది.